క్లుప్తంగా

ఎమ్మెల్యే కాసు ఎన్నికల సరళి పరిశీలన



పిడుగురాళ్ల: పట్టణంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల వాతావరణాన్ని గురజాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల, తండా స్కూల్, ఆదర్శ పాఠశాలలో జరిగిన ఎన్నికల ప్రక్రియను ఆయన పరిశీలించారు.

పిడుగురాళ్లలో 75.58 శాతం పోలింగ్

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 75.58 శాతం ఓట్లు పోలైనట్లు మున్సిపల్ కమిషనర్ గిరిబాబు సోమవారం రాత్రి తెలిపారు. పట్టణంలోని 53 పోలింగ్ బూత్‌ల్లో పోలింగ్ జరిగింది. 54,864 మంది ఓటర్లకు గాను 75.58 శాతం ఓట్లు పోలైనట్లు తెలిపారు.

మార్కెట్ యార్డు చైర్మన్‌పై టీడీపీ వర్గీయుల దాడి



నాదెండ్ల: చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డిపై టీడీపీ నాయకులు దాడికి పాల్పడ్డారు. ఈ మేరకు ఆయన సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిలకలూరిపేట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహన్‌రాయుడుకు నాదెండ్ల మండలంలో తాను చీఫ్ ఏజెంట్‌గా ఉన్నానని, తాను ఉదయం నుండి అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో వైఎస్సార్ సీపీ నాదెండ్ల మండలం అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డితో కలిసి సాతులూరులోని గుంటూరు వెంకటప్పయ్య మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న బూత్‌ను పరిశీలించి కారులో తిరుగుపయనమైనట్లు తెలిపారు. ఈ క్రమంలో టీడీపీ కార్యకర్త కారుకు అడ్డుపడ్డాడు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ తన వర్గీయులపై కర్రలు, రాళ్ళు తీసుకుని దాడికి దిగాడు. తప్పించుకునేందుకు కారును అక్కడి నుండి వేగంగా నడపటంతో బండరాయితో కారు వెనుక అద్దంపై వేసి ధ్వంసం చేశారు. అక్కడే గనుక తాము ఉన్నట్లయితే తమపై తీవ్రమైన దాడికి తెగబడేవారని, డ్రైవర్ చాకచక్యంగా కారు నడపటంతో తృటిలో తాము ప్రాణాపాయం నుండి తప్పించుకున్నామని పేర్కొన్నారు. తనపై బండారుపల్లి సత్యనారాయణ, అతని వర్గీయులు కక్షతోనే హత్యాయత్నానికి పాల్పడ్డారని పేర్కొన్నారు.

కొద్దిరోజులు ఆగు.. నీ సంగతి చూస్తా



నాదెండ్ల: మండలంలోని బుక్కాపురం గ్రామం ప్రాథమిక పాఠశాలలో ఓ పోలింగ్ బూత్‌లో టీడీపీ నాయకుడు మల్లెల రాజేష్‌నాయుడు హల్‌చల్ చేశాడు. బుక్కాపురం 48వ పోలింగ్ బూత్‌లో తూబాడు గ్రామ శివారు రాజుగారి పాలెం గ్రామ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకుంటారు. రాజుగారిపాలెం గ్రామానికి చెందిన దాట్ల విక్రమరాజు ఈ బూత్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోలింగ్ ఏజెంట్‌గా ఉన్నాడు. మధ్యాహ్న సమయంలో విక్రమరాజు పోలింగ్ బూత్ నుండి బయటకు వచ్చాడు. ఈ సమయంలో కొందరు టీడీపీ నేతలు అతన్ని దుర్భాషలాడుతూ నువ్వు గ్రామం నుండి వెళ్ళిపో, బూత్‌లో కనిపిస్తే నీ అంతు చూస్తామంటూ హెచ్చరికలు చేశారు. కొద్దిసేపటికి టీడీపీ నాయకుడు మల్లెల రాజేష్‌నాయుడు తన అనుచరులతో గ్రామానికి చేరుకుని పోలింగ్ బూత్‌లోకి చొరబడి హడావుడి చేశాడు. వైఎస్సార్ సీపీ ఏజెంట్లు అందరూ బయటికి వెళ్ళాలని బెదిరించాడు. ఈవీఎంలు రిగ్గింగ్ చేసుకుంటాం, మమ్మల్ని ఎవర్రా ఆపేది, అడ్డుకుంటే అంతు చూస్తానంటూ తీవ్రంగా దుర్భాషలాడాడు. ఇదే సమయంలో అక్కడకు వచ్చిన ఎస్సై జె బలరామ్‌రెడ్డిపై సైతం తీవ్రస్థాయిలో బెదిరింపులకు పాల్పడ్డాడు. టీడీపీ ప్రభుత్వం రాగానే నీ సంగతి చూస్తానంటూ కేకలు వేసి దౌర్జన్యం చేశాడు. దీంతో పోలీసులు అతన్ని బలవంతంగా బయటకు తీసుకొచ్చారు. మల్లెల రాజేష్ నాయుడు బెదిరింపులు, దౌర్జన్యంతో ఓటేసేందుకు క్యూలైనులో నిల్చున్న ఓటర్లు భయభ్రాంతులకు గురయ్యారు. అతని తీరుపై ఓటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయటంతో అక్కడి నుండి జారుకున్నారు.

ఓటెత్తారు..!

- గురజాలలో పోలింగ్ కేంద్రాలకు పోటెత్తిన ఓటర్లు
- కొన్ని కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ ఆలస్యం
- గ్రామీణ ప్రాంతాల్లో స్వల్ప ఉద్రిక్తతలు



గంగవరంలో ఓటు వేసి సిరా చూపుతున్న 85 ఏళ్ల వృద్ధురాలు పేరుపోగు అక్కమ్మ



పులిపాడు గ్రామంలో బారులు తీరిన మహిళా ఓటర్లు

గురజాల : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్ ప్రక్రియ అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్తతల వాతావరణం మధ్య ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 6 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఎన్నికల నిర్వహణ ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

అక్కడక్కడా పోలింగ్ ఆలస్యం

ఉదయం 7 గంటల నుంచి ప్రారంభం కావాల్సిన పోలింగ్ అక్కడక్కడా ఆలస్యమైంది. మండల పరిధిలోని పల్లెగుంత గ్రామంలో 55వ పోలింగ్ బూత్‌లో గంట పాటు ఆలస్యంగా ప్రారంభించారు. గురజాలలోని 28వ పోలింగ్ బూత్‌లో కూడా ఆలస్యంగా ప్రారంభించారు. చర్లగుడిపాడు గ్రామంలో 44వ బూత్ వద్ద 20 నిమిషాల పాటు ఆలస్యం కాగా 45వ పోలింగ్ బూత్ నందు కొంత సేపు ఈవీఎంలు మొరాయించాయి.

కేంద్రాల వద్ద ఉద్రిక్త వాతావరణం

గురజాల మండలంలోని దైద గ్రామంలో పోలింగ్ కేంద్రాల వద్ద టీడీపీ, వైఎస్సార్ సీపీ నాయకుల మధ్య కొంత మేరకు వివాదం జరిగింది. దీంతో కొంత ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పల్లెగుంత గ్రామంలో పోలింగ్ సమీపంలో టీడీపీ నాయకులు ఓటర్లను తమ గుర్తుకు ఓటు వేయాలని అడుగుతుండటంతో వైఎస్సార్ సీపీ నాయకులు అలా చేయడం తప్పు అని, ఎవరికి చెప్పాల్సిన పని లేదన్నారు. దీంతో టీడీపీ నాయకులు మీరు ఇక్కడ నుంచి వెళితే మేము వెళ్తామని సమాధానం చెప్పారు.



దివ్యాంగుడిని ఓటు వేయించి తీసుకువస్తున్న బీఎస్ఎఫ్ సిబ్బంది



ఓటు వేసేందుకు వృద్ధుడిని ఇలా..

71.71 శాతం పోలింగ్

గురజాల నియోజకవర్గంలో 71.71 పోలింగ్ శాతం నమోదు జరిగింది. సాయంత్రం 6 గంటలు అయినప్పటికి కొన్ని బూత్‌ల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు.

పోటెత్తిన ఓటర్లు



కేసానుపల్లిలో వృద్ధుడిని తీసుకువస్తున్న పోలీసులు



బారులు తీరిన మహిళలు



భార్య సాయంతో వచ్చిన అంధుడు

దాచేపల్లి : పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ఓటర్లు పోటెత్తారు. పలు చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ కాస్త ఆలస్యంగా ప్రారంభమైంది. దాచేపల్లి నగర పంచాయతీతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు బారులు తీరారు. మండల వ్యాప్తంగా 78 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 11 గంటల నుంచి పోలింగ్ శరవేగంగా జరిగింది. రామాపురం, భట్రుపాలెం, గామాలపాడు గ్రామాల్లో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరటంతో రాత్రి 9గంటల వరకు పోలింగ్ జరిగింది.

ఈవీఎంల మొరాయింపు.. స్వల్ప వివాదాలు

మాచవరం: మండలంలో ఎన్నికల పోలింగ్ నిర్వాహణ ప్రశాంతంగా ముగిసింది. ఓటు వేసేందుకు ఓటర్లు ఉదయం 6 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో సాంకేతిక లోపాలతో ఈవీఎంలు మొరాయించాయి. పలు గ్రామాల్లో ఇరువర్గాల స్వల్ప వివాదాలు చోటు చేసుకున్నాయి. పోలీసులు ఇరు వర్గాలను పోలింగ్ కేంద్రాల నుంచి బయటకు పంపారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలకు తగిన పోలీస్ సిబ్బందిని నియమించకపోవడంతో ఓటర్లను కట్టడి చేసేందుకు నానా అవస్థలు పడ్డారు. సాయంత్రం 5.30 గంటల సమయానికి మండల వ్యాప్తంగా 79.95 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. వేమవరం, కొత్తపాలెం, చెన్నాయపాలెంలో క్యూ లైన్లో ఓటర్లు నిలుచోవడంతో పోలింగ్‌ను కొనసాగించారు.

ఉద్రిక్తత.. చివరకు ప్రశాంతం

మాచర్ల: మాచర్ల నియోజకవర్గంలో భారీస్థాయిలో ఓటర్లు ఉదయం 6గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. పట్టణంలోని 46 పోలింగ్ కేంద్రాల్లో మూడు బూత్‌ల వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నెహ్రూనగర్‌లో పోలింగ్ బూత్ వద్ద టీడీపీ నేత ఘర్షణ వాతావరణం పెంచి గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశాడు. రెండు వైపులా గొడవ ప్రారంభమయ్యే పరిస్థితి నెలకొన్న సమయంలో పోలీసులు ఇరు వర్గాలను పంపించివేశారు. పీడబ్ల్యూడీ కాలనీలో ఇరు వర్గాల ఘర్షణలతో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రావటం తగ్గించారు. అధికారులు అన్ని బూత్‌లలో నివేదికలు పూర్తిగా రాకపోవటం వల్ల పోలింగ్ శాతం పూర్తిస్థాయిలో చెప్పలేదు. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించాయి. గుంటూరు రేంజ్ ఐజీ శంకర్, పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవ్, అడిషినల్ ఎస్పీలు, పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో బందోబస్తు నిర్వహించారు. అయినా.. పలు చోట్ల టీడీపీ నాయకులు రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించి రీపోలింగ్ జరిపించాలన్న ఉద్దేశంతో నానా రకాల ప్రచారంతో ఫిర్యాదులు అందజేశారు.



ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు



పట్టణంలో పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన మహిళా ఓటర్లు

పెరిగిన పోలింగ్ శాతం

మాచర్ల రూరల్: మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 7గంటల వరకు మండలంలో 70శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి ఎ.శ్యాంప్రసాద్ తెలిపారు. మొదటి సారి ఓటు హక్కు పొందటంతో ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు యువత ముందుకొచ్చింది. విదేశాల్లో ఉద్యోగం చేస్తున్న చేస్తున్న వారు కూడా ఓటు హక్కు వినియోగించుకున్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికి జగనన్న అందిస్తున్న సంక్షేమ ఫలాలను దేశ, విదేశాల్లో ప్రజలు జగనన్న పాలనను మెచ్చుకుంటున్నట్లు ఎన్ఆర్ఐ ఈశ్వర్‌రెడ్డి తెలిపారు.



ఓటు వేసి సిరా చూపుతున్న వృద్ధురాలు



ఓటు వేసి సిరా చూపుతున్న యవతులు



ఓటు హక్కు వినియోగించుకున్న అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఈశ్వరరెడ్డి

వినుకొండలో బారులు తీరిన ఓటర్లు

- జంగాలపల్లి, రిగ్గింగ్ చేసేందకు విఫలయత్నం
- రెడ్డి కొత్తూరులో జెడ్పీటీసీ అనుచరుల వీరంగం



ఇనిమెళ్లలో బారులు తీరిన ఓటర్లు

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ లో స్వాత్రిక ఎన్నికలు చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 6 గంటలనుంచి ఓటర్లు ఎన్నికల బూత్‌ల వద్ద మహిళలు బారుతు తీరారు. సాయంత్రం 5 గంటల సమయానికి 72.58 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వినుకొండ పట్టణంలోని పెద్దబోరింగ్ సెంటరు, ఎస్ఎస్సీకాలనీ, జూనియర్ కళాశాల, లయోలా పాఠశాలలవద్ద ఓటర్లు భారీ సంఖ్యంలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. మద్యాహ్నం తరువాత మహిళా ఓటర్లు భారీగా ఓట్లు వేశారు. వినుకొండ రూరల్‌మండలం తిమ్మాయపాలెం, పోలింగ్‌కేంద్రంలో ఈవిఎమ్‌లు మొరాయించడంతో పోలింగ్ గంట లేటుగా ప్రారంభమైయింది.

టీడీపీ నాయకుల విఫలయత్నం:

ముందస్తు ప్రణాకల్లో భాగంగా గ్రామాలల్లో గొడవలు సృష్టించి ఓటింగ్ ను అడ్డుకునేందకు టిడిపి నాయకులు విఫల యత్నం చేశారు. మాజీ ఎమ్మెల్యేలు జి.వి ఆంజనేయులు. మక్కెన మల్లికార్జున రావులు తనఅనుచరులతో కొన్ని గ్రామాలల్లో రిగ్గింగ్ చేయాలని ఉద్యేశ్యంతో అలజడులు సృష్టించారు. నూజెండ్ల మండలం జంగాలపల్లి గ్రామంలో ఎస్సీకాలనీ వాసులను టీడీపీ నాయకులు ఓట్ల వేయనీయకుండా అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలింగ్ కేంద్రంలో వివిపాడ్ విరిగిపోవటంతో పోలింగ్ నిలచిపోయింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గ్రామానికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్నారు. ఇలాంటి చర్యలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్యే పోలింగ్ కేంద్రం వద్ద ఉండి ఇలాంటి చర్యలుకు పాల్పడటం ఏమిటని అధికారులకు తెలియజేశారు. అలాగే రిగ్గింగ్ వార్తల నేపథ్యంలో రీపోలింగ్ జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం మరో వీవీప్యాడ్ అందుబాటులోకి తెచ్చి పోలింగ్ నిర్వహించారు. నూజెండ్లమండలం చెరుకుంపాలెం పంచాయతీ పరిధిలోని రెడ్డికొత్తూరు గ్రామంలో పోలింగ్ బూత్‌నెం 252లో చెరుకుంపాలెం గారమానికి చెందిన జెడ్పీటిసి జెడ్డారామయ్య తన అనుచరులతో పోలింగ్ బూత్‌వద్ద రాళ్ళదాడి చేశారు. దీంతో గ్రామస్తులు తిరగబడ్డారు.ఈఘటనలో జెడ్పటిసి కారు ధ్వంసమైయింది. అనంతరం చుట్టు ప్రక్క గ్రామాల నుంచి టీడీపీ నాయకలు గ్రామంలోకి చేరుకుని పోలింగ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు.

ప్రశాంతంగా పోలింగ్



ఆదర్శ పాఠశాల బూత్ వద్ద క్యూ లైన్‌లో మహిళా ఓటర్లు



90 ఏళ్ల నబిమున్‌ను జానపాడు రోడ్డులోని గుంత స్కూల్ పోలింగ్ బూత్‌కు తీసుకెళ్తూ..

పిడుగురాళ్ల: పట్టణంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగింది. 54,864 మంది ఓటర్లకు 53 పోలింగ్ బూత్‌లు కేటాయించారు. ఉదయం 6.30 గంటల నుంచే పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు బారులు తీర్చారు. సాంకేతిక సమస్యలతో కొన్ని చోట్ల 8గంటలకు పోలింగ్ ప్రారంభించారు. గాంధినగర్ ఓటర్ ట్యాంక్ వద్ద 274 బూత్‌లో ఈవీఎం నాలుగు సార్లు మొరాయించటంతో ఓటర్లు అసౌకర్యానికి గురయ్యారు. దివ్యాంగులు, నడవలేని వృద్ధులకు యువకులు స్వచ్ఛందంగా సాయం అందించారు. పోలింగ్ బూత్ వరకు వచ్చేందుకు సహకరించారు. మన్నెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ క్యాడర్ సేవా కార్యక్రమాలు అందించారు. మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికి బారులు తీరి మరి ఓటు వేశారు. పట్టణంలోని సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఏర్పాటు చేసిన 256 బూత్ వద్ద కొంత మంది యువకులు టీడీపీకి మద్దతుగా బూత్ లోపల చెబుతుండటాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు ప్రశ్నించటంతో వాగ్వాదం జరిగింది. తండా స్కూల్‌లో 281 ఎన్నికల బూత్ వద్ద స్వల్ప వివాదం చోటు చేసుకోవటంతో పట్టణ పోలీసులు వాటిని సర్దుమనిగించారు. మొత్తం మీద స్వల్ప వివాదాలతో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగాయి.

బారులు తీరిన ఓటర్లు



విజయపురిసౌత్ పోలింగ్ బూత్ వద్ద బారులు తీరిన ఓటర్లు

విజయపురిసౌత్: సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో సోమవారం 75.17 శాతం ఓట్లు పోలయ్యాయి. గ్రామంలో మొత్తం 7 పోలింగ్ బూత్‌లలో 4,946 ఓటర్లు ఉండగా.. 3,718 ఓట్లు పోలయ్యాయి. 1వ బూత్‌లో 777 ఓట్లకు గాను 550, 2వ బూత్‌లో 764 ఓట్లకు గాను 552 ఓట్లు, 3వ బూత్‌లో 763 ఓట్లకు గాను 563 ఓట్లు, 4వ బూత్‌లో 590 ఓట్లకు గాను 434 ఓట్లు, 5వ బూత్‌లో 637 ఓట్లకు గాను 472, 6వ బూత్‌లో 837ఓట్లకు గాను 688 ఓట్లు, 7వ బూత్ 578ఓట్లకు గాను 462 ఓట్లు పోలయ్యాయి. 2, 5వ బూత్‌ల్లో ఈవీఎంలు మొరాయించటంతో గంట ఆలస్యంగా పోలింగ్ మొదలైంది.

రెంటచింతలలో పెరిగిన పోలింగ్ శాతం

రెంటచింతల: మండలంలో సోమవారం 85శాతం పోలింగ్ మోదైనట్లు తహసీల్దారు రామ్ మోహన్‌రావు తెలిపారు. ఉదయం 6.30 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఓటర్లు బారులు తీరారు. పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మొరాయించడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న వారు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. కురు వృద్ధులు, నడవలేని స్థితిలో నున్నవారు కూడ కుటుంబ సభ్యుల సహకారంలో తమతమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాచర్ల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మండలంలోని పాలువాయి గేటు పోలింగ్ కేద్రాన్ని సందర్శించి పోలింగ్ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐజీ సర్వశ్రేష్ఠి త్రిపాఠి రెంటచింతల, రెంటాల, తుమ్మకోట గ్రామాలను సందర్శించి పోలింగ్ తీరును పరిశీలించారు. రెంటాల గ్రామంలోని పోలింగ్ కేంద్రాల వద్ద విజయవాడ ఎస్పీ సుప్రజ సాయంత్రం వరకు అక్కడే ఉన్నారు. తుమ్మకోట గ్రామంలో టీడీపీ వర్గీయులు పోలింగ్ కేంద్రాలలోకి దౌర్జన్యంగా వెళ్లి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను, ఈవీఎంలను ధ్వసం చేసి పగలగొట్టి అరాచకం సృష్టించారు. దీంతో మధ్యాహ్నం 12 గం. నుంచి సాయంత్రం 4 గం. వరకు పోలింగ్ నిలిచిపోయింది. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసి శ్యామ్ ప్రసాద్ చర్యలు చేట్టడంతో మళ్లీ సాయంత్రం 4 గం. నుంచి రాత్రి 9.30 గం. వరకు పోలింగ్ నిర్వహించారు. గ్రామాలవారిగా రెంటచింతలలో 72.58 శాతం, రెంటాలలో 82 శాతం, మంచికల్లులో 86 శాతం, పాలువాయిగేటులో 69 శాతం, పాలువాయిలో 89 శాతం, పశర్లపాడులో 90 శాతం జెట్టిపాలెంలో 80 శాతం, మల్లవరంలో 94.78 శాతం, మిట్టగుడిపాడులో 92.47 శాతం, తుమ్మకోటలో 80.55శాతం, కొత్త గంగరాజుపల్లిలో 93.7శాతం గోలిలో 92 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు.



రెంటచింతల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఐజీ సర్వశ్రేష్ఠి త్రిపాఠి



పోలింగ్ తీరును పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఐజీ శ్రీకాంత్‌బాబు

బొల్లాపల్లిలో పోలింగ్ ప్రశాంతం

బొల్లాపల్లి: చిన్న చిన్న సంఘటనలు మినహా బొల్లాపల్లి మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుని ఓట్లు వేసేందుకు బారులుతీరారు. ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలోని గుట్లపల్లి, జయంతి రామపురం గ్రామాల్లో స్వల్ప ఘర్షణలు జరిగాయి పోలీసులు చర్యలు తీసుకుని పోలింగ్ నిర్వహించారు. వడ్డెంగుంట గ్రామంలో ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ కొంత ఆలస్యంగా ప్రారంభమైంది. కొన్నిగ్రామాలల్లో 8 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.